# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 09-07-2025** **సమయం : 6.45 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయిదు దేశాల పర్యటనలో చివరిదైన నమీబియా దేశంలో ఈ రోజు పర్యటిస్తారు.**
2. **అమరావతిలో ఏర్పాటు చేసే సంస్థల అనుమతులకు జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.**
3. **ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి.. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పీయూష్ గోయల్ లతో సమావేశమైయ్యారు.**
4. **ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి గిరి ప్రదక్షిణ ఈ రోజు జరుగుతుంది.**
5. **పీ4 విధానం ద్వారా పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.**

==========================

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయిదు దేశాల పర్యటనలో చివరిదైన నమీబియా దేశంలో ఈ రోజు పర్యటిస్తారు. భారత్ – నమీబియా దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింతగా విస్తరించేందుకు ఈ పర్యటన దోహదపడనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నమీబియా అధ్యక్షులు నెతుంబో నంది– ఎన్డినైత్వా ఆహ్వానం మేరకు నమీబియాలోని విండ్‌హొక్‌కు చేరుకుంటారు. ఆదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా పర్యటిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన భారత్– నమీబియా సంబంధాలలో కీలకంగా నిలుస్తుందని నమీబియాలో భారత హై కమిషనర్ రాహుల్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఇంధన భద్రత, ఆరోగ్యం, ఫార్మా వంటి రంగాలలో సహకారాన్ని విస్తరించడంపై ఇరు దేశాల పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉందని తెలిపారు.

--------------------------

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేసే సంస్థల అనుమతుల విషయంలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో రాజధానిలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన స్థలాల ప్రస్తుత పరిస్థితిపై నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇప్పటి వరకు రాజధానిలో 72 సంస్థలకు 947 ఎకరాలు కేటాయించామని తెలిపారు. రాజధానిలో

స్థలాలు పొందిన సంస్థలు  నిర్దేశించిన సమయంలో నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేయాలని సూచించారు.

---------------------------

ఢిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పీయూష్ గోయల్‌లతో నిన్న సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి యూరియా కోటా పెంచాలని ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేశీయంగా ఉత్పత్తి అయ్యే యూరియా కోటా పెంచాలని కేంద్రమంత్రిని కోరారు.

అనంతరం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన రేవంత్ రెడ్డి జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ, వరంగల్ విమానాశ్రయానికి ఆర్థిక సాయం, హైదరాబాద్–విజయవాడల మధ్య నూతన పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిపై చర్చించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 15 నుంచి మహిళలకు జిల్లాల పరిధిలో ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం జలాశయం వద్ద కృష్ణానదికి జలహారతి నిర్వహించిన అనంతరం ప్రాజెక్టు నాలుగు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పేర్కొంటూ,

వాయిస్ ..27 సెకన్లు

---------------------------

విశాఖపట్నాన్ని ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా  లోకేశ్ తెలిపారు. కర్ణాటకలోని బెంగళూరులో ఐటి సంస్థలతో మంత్రి నిన్న సమావేశమై పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ,  ఐటి రంగంలో  5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. వ్యాపార అనుకూల నగరంగా విశాఖను మార్చాలన్నదే ప్రభుత్వ విధానమని చెప్పారు. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌లో అనుకూలమైన వాతావరణం ఉందని పేర్కొన్నారు.

---------------------------

ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగసామ్యం పీ 4 విధానం ద్వారా పేదరిక నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ,

వాయిస్ .. 24సెకన్లు

---------------------------

తెలంగాణలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహబూబాబాద్ జిల్లా, సోమ్లా తండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉపముఖ్యమంత్రి నిన్న శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ...

వాయిస్.. 29 సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి గిరి ప్రదక్షిణ ఈరోజు జరుగుతుంది. ఈ మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారి పుష్పరథంతో తొలి పావంచ వద్ద గిరి ప్రదక్షిణ ప్రారంభమవుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.త్రినాధ రావు తెలిపారు. గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు భద్రతా పరంగా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలియజేస్తూ,

వాయిస్... 29 సెకన్లు

---------------------------

తెలుగు చలన చిత్ర రంగంలో ఇంటి పేరుతో ప్రసిద్ధి చెందిన ప్రముఖ నటులు గుమ్మడి వెంకటశ్వరరావు జయంతి ఈరోజు. తెలుగు, తమిళ చలన చిత్రాలలో సహాయ నటునిగా పేరొందిన ఆయన 1927 జూలై 9వ తేదీన గుంటూరు జిల్లా రావికంపాడు గ్రామంలో జన్మించారు. అదృష్ట దీపుడు చిత్రంతో చలన చిత్ర రంగంలోకి ప్రవేశించారు. తెలుగు సినీ రంగానికి గుమ్మడి చేసిన కృషికి గుర్తింపుగా 1977లో కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. 1963.... 1982 సంవత్సరాలలో ఆయన నంది పురస్కారాలను అందుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1998 సంవత్సరంలో ఆయనకు రఘుపతి వెంకయ్య పురస్కారం ప్రదానం చేసింది. చివరి చిత్రంగా శ్రీ కాశీ నాయన చరిత్ర చిత్రంలో నటించిన గుమ్మడి వెంకటేశ్వర రావు 2010 జనవరి 26వ తేదీన తుది శ్వాస విడిచారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత వాతావరణ పరిస్థితి గురించి అమరావతిలోని భారత వాతావరణ కేంద్రం అధికారి ఎల్. నారాయణ ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగానికి వివరిస్తూ..

వాయిస్...27 సెకన్లు

మరోవైపు తెలంగాణలోనూ ఈరోజు, రేపు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు పర్యటిస్తారు. ఇందులో భాగంగా మామిడి రైతులను పరామర్శిస్తారని ఆ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది.

---------------------------

తెలంగాణలో ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి నిన్న సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు, దేవాదాయశాఖసహా ముఖ్యమైన విభాగాల అధికారులు ముందస్తు ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

====================